01 page 5_01 page 5.qxd 04-03-2026 PM 11:12 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
5 మార్చి 2026 గురువారం పేజీలు 4

913 సంస్థలు రాష్ట్రం విడిచిపోయాయి : మంత్రి టీజీ భరత్

కర్నూ లు హాస్పిటల్ మార్చి 4 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విధానాల కారణంగానే 913 సంస్థలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయని పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీ జీ భరత్ తెలిపారు. శాసనసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ 2019 తర్వాత రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడిందని విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో పరిశ్రమలు పెరిగినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో తగ్గుముఖం పట్టాయని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పారిశ్రామికవేత్తల్లో నమ్మకం పెంపొందిం చేందుకు చర్యలు చేపట్టామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రానికి 20 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు

తీసుకొచ్చామని, 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కుఉన్న విశ్వసనీయత వల్లే పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. 175 నియోజకవర్గాల్లో 175 చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో అనుకూల వ్యక్తులకే రాయితీలు ఇచ్చారని ఆరోపిస్తూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పారదర్శక విధానంతో రాయితీలు అందిస్తున్నామని మంత్రి టీజీ భరత్ తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్.. రాజీనామా..!

: వైసిపి పార్టీ సభ్యత్వానికి పదవికి చైర్మన్ రాజీనామా పత్రం
: ఇంచార్జి కమిషనర్‌కు అందజేత
: ప్రజాసేవ చేసుకునేందుకు డాక్టర్ రూపంలో మరో అవకాశం

ఆత్మకూరు మార్చి 5 ప్రభాతవార్త :

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘంలో గత ఐదు సంవత్సరాల కాలపరిధి వ్యవధిలోని పట్టణ ప్రజలకు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయ కుండా పట్టణాన్ని అభివృద్ధి దశలో నడిపించామని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అన్నారు బుధవారం పట్టణంలోని మున్సి పల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మున్సి పల్ చైర్మన్ మాట్లాడుతూ నాకు అన్ని విధాలుగా సహకరించిన పట్టణ ప్రజలు స్థానిక ప్రస్తుత శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి, కౌన్సిలర్లు ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుతూ భావోద్వేగానికి లోనయ్యారు.

• వివరాలు 2లో

ఏసీబీ ట్రాప్‌లో..నెక్ట్స్ఎవరో..!?

- అవినీతి అధికారులకు వణుకు పుట్టిస్తున్న ఏసీబీ
- ప్రభుత్వం చేతిలో అక్రమార్కుల చిట్టా..?
- ఎమ్మిగనూరు పై ప్రత్యేక దృష్టి ..!
- ప్రధాన మూడు శాఖల్లో అవినీతి కంపు
- మత్తులో ఉండే ఓ అధికారి పై ప్రత్యేక నిఘా.?
- ప్రభుత్వ శాఖల్లో అవినీతి తిమింగలాలు ఎందరో.?
- ఏసీబీ దాడులకు పట్టుబడింది కొందరే..
- ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన వారి సంగతేంటి..?
- అక్రమ (బినామీ పేర్లపై) ఆస్తులను కాపాడుకోవడానికి అధికారుల తంటాలు..!

ఎమ్మిగనూరు, ప్రభాతవార్త :

అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) పేరు వింటేనే అవినీతిపరుల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.. జిల్లాలో అక్కడక్కడ ఏసీబీ దాడులు కలకలం రేపుతున్నాయి.. చిరుద్యోగులే కాదు పెద్దస్థాయిలో ఉన్న అధికారులను సైతం వదలడం లేదు... ఉన్నతాధికారి అయినా.. సామాన్య ఉద్యోగి అయినా అవినీతికి పాల్పడితే అంతే సంగతులంటూ చేతల్లో చూపిస్తోంది.. అవినీతి అధికారుల విషయంలో ఏసీబీ దూకుడుతో సరికొత్త గుబులు స్టార్ట్ అయింది. గత కొన్ని నెలల్లోనే అధికారులు ఏసీబీకి పట్టుబడడం చర్చ నీయాంశంగా మారింది. వరుస ఘటనలతో జిల్లా, మండల అధికారుల్లో కలవరం మొదలైంది.. దీంతో ఆయా శాఖల అధికారులు అప్రమత్తమవుతున్నారు. అవినీతి దందాలతో కూడబెట్టిన అక్రమ ఆస్తులను ఎలా కాపాడుకోవాలో అర్థంగాని పరిస్థితి ఏర్పడింది.. బినామీ పేర్లతో భూములు, లాకర్లలో అక్రమార్జన చేసిన అధికారుల చిట్టా ఏసీబీ అధికారుల చేతికి అందినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో జిల్లాలోని ఎమ్మిగనూరు మండలంలోని వివిధ శాఖల అధికారులు అక్రమార్జనకు పాల్పడిన అవినీతి అధికారులు ఏ క్షణంలోనైనా తమ గుట్టు బయటపడు తుందేమో నన్న భయాందోళన మొదలైనట్లు సమాచారం.

• వివరాలు 2లో

జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డీఈఐసి కేంద్రం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

నంద్యాల, మార్చి 4, ప్రభాతవార్త, ప్రతినిధిః

నంద్యాల జిల్లా వైద్యఆరోగ్యశాఖా ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో డి ఫ్రిక్ట్ ఎర్లీ ఇంటర్వేన్షన్ సెంటర్ (డీఈఐసి)ను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ తెలిపారు. జిల్లాలో చిన్నారుల్లో జన్మతహా లోపాలు, శారీరక వైఫల్యాలు ఎదుగుదల లోపాలు, మానసిక సమస్యలు, వినికిడి-మాట లోపాలు వంటి సమస్యలను ప్రారంభదశలోనే గుర్తించి చికిత్స అందించడమే లక్ష్యంగా ఈకేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధికారి పేర్కొన్నారు. ఈ డిఈఐసి కేంద్రంలో 0 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన చికిత్సలు, ఫీజియోథెరపి, స్పీచ్ థెరపీ, కౌన్సెలింగ్ వంటి సేవలు అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక నిపుణుల బృందం ద్వారా పిల్లల ఆరోగ్యపరిస్థితిని సమగ్రంగా పరిశీలించి అవసరమైన చికిత్స ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ద్వారా గుర్తించిన పిల్లలను డిఈఐసి కేంద్రానికి రిఫర్ చేసి మెరుగైన వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈకేంద్రం ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో మేలు కలుగుతుందని వైద్యశాఖాధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని చిన్నారుల ఆరోగ్యపరిరక్షణకు ఇదోకీలక ముందడుగని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

వైసీపీ అన్ని విభాగాలకు కమిటీలు పూర్తి ..!

: కమిటీల నివేదికలను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి అందించిన వైసీపీ నేతలు..

పెద్దకడబూరు మార్చ్ 4 ప్రభాతవార్త :

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి మండలంలో అన్ని అనుబంధ విభాగాలకు కమిటీలను ఏర్పాటు చేసి వాటి డిజిటలైజ్ చేసి కమిటీలకు సంబంధించిన నివేదికలను మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి బుధవారం వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పురుషోత్తం రెడ్డి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి వైసీపీ నాయకులు చంద్రశేఖర్ ఆచారి లు అందజేశారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పెద్దకడబూరు మండలంలో మొత్తం 20 పంచాయతీల్లో గ్రామ కమిటీలు, పార్టీ అనుబంధ విభాగాల కమిటీ ల్లో దాదాపు 2200 కార్యకర్తలకు అవకాశం కల్పించి కమిటీలు పూర్తి చేయడం జరిగిందని వీరందరూ మండలంలో వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీల వివరాలను తమ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కి అందించామని సకాలంలో కమిటీలు పూర్తి చేసి వాటిని డిజిటలైజ్ చేయడం పట్ల ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారన్నారు కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ ప్రజలకు అండగా ఉండాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది అన్నారు

స్వచ్ఛంధ్రప్రదేశ్‌లో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి

బేతంచెర్ల, మార్చి 4,ప్రభాతవార్త.ఃి

స్వచ్ఛంధ్రప్రదేశ్‌ను సాధించేందుకు ప్రతిఒక్కరు స్వచ్ఛత కార్యక్రమా ల్లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఎంపీడీవో ఫజుల్ రహీమాన్ నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ నాయకులతో కలిసి ఆయన స్వచ్ఛరథం వాహనాలను ప్రారంభించారు. ఈసందర బ్ంగా ఎమె ల్యే మాట్లాడుతూ వ్యర్థాలను సేకరించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛరథానికి ప్లాస్టిక్ ఇతర ఇనుము తదితర తుక్కును అందించడంతో నిత్యావసర వస్తువులు వాటికి ఇవ్వడం జరుగుతుందని ఇది ప్రతిఒక్కరు గమనించి వ్యర్థాలను స్వచ్ఛరథ నిర్వాహకులకు అందించాలని కోరారు. ప్రతిఒక్కరు దీనిని బాధ్యతగా పాటించి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వచ్ఛరథకాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

తాత్కాలిక ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్.. ఎవరు..!?

: 13 రోజులు ముందుగానే పదవికి రాజీనామా చేసిన చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా
: ఈనెల 17 కు ముగియనున మున్సిపల్ పాలకమండలి పదవి కాలం
: ప్రస్తుతం ఆత్మకూరు మున్సిపాలిటీకి ఇద్దరు వైస్ చైర్మన్లు
: వీరి ఇరువురిలో ఒక్కరినైనా చైర్మన్ పదవి కాలం వరించేనా..

ఆత్మకూరు మార్చి 4 ప్రభాతవార్త :

గత ప్రభుత్వంలో ఏర్పడిన ఆత్మకూరు మున్సిపాలిటీ పాలకమండలి పదవీకాలం ఈనెల 17వ తేదీకి ముగియనుంది అయితే ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా 13 రోజులు ముందుగానే బుధవారం రోజు తన పదవికి రాజీనామా చేసింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను వృత్తి రీత్యా వైద్యురాలు అని అయితే ప్రభుత్వ వైద్యురాలుగా అవకాశం రావడంతో ఈ రాజీనామా పత్రాన్ని వైసీపీ పార్టీ సభ్యత్వానికి పదవికి తాను రాజీనామా చేసినట్లు ఆమె ప్రకటించారు ఈ నేపథ్యం లోనే ఆత్మకూరు మున్సిపాలిటీకి చైర్మన్ పదవి కాలం ఇంకా 13 రోజులు గడువు ఉండడంతో ఈమె సమర్పించిన రాజీనామా పత్రాన్ని జిల్లా అధికార యంత్రాంగం ఆమోదిస్తుంద లేక కాలయాపన చేస్తున్న అన సందేహాలు తలెత్తుతున్నాయి ఒకవేళ ఆమోదం చేస్తే మిగతా పదవీ కాలాన్ని ప్రస్తుతం ఉన్న వైస్ చైర్మన్ లలో ఎవర్ని చైర్మన్ పీఠం వరిస్తుందోనని ఆశావాహుల్లో

ఆశలు రేకెత్తుతున్నాయి ఆత్మకూరు మున్సిపాలిటీకి ఇద్దరు వైస్ చైర్మన్లు ఉన్నారు వారిలో ఒక్కరు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు కాగా మరొక్కరు అగ్రవర్ణానికి చెందిన మహిళా కావడం విశేషం అయితే గతంలో ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ పదవికి మహిళకు రిజర్వేషన్ కావడంతో మళ్లీ మహిళకే చైర్మన్ పీఠం ఎక్కిస్తారా లేక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మిగతా పదవీకాలం అప్పగిస్తారా అనే విషయం జోరుగా ఆత్మకూరు మున్సి పాలిటీలో రాజకీయ చర్చలు ఊపందు కున్నాయి ఆత్మకూరు మున్సిపాలిటీకి తాత్కాలిక చైర్మన్ ఎవరు అనే విషయాన్ని వేచి చూద్దాం..! ప్రస్తుతం జరిగిన తాజా రాజకీయ పరిణామాల దృశ్య...

• వివరాలు 2లో

శాంతి కొరకే విశ్వశాంతి యాగం : టీజీ వెంకటేష్

కర్నూలు సీటీ, మార్చి 4,ప్రభాతవార్త :

ప్రపంచంలో ఉన్న ప్రజలందరూ సుఖశాంతు లతో ఉండాలని సదుద్దేశంతోనే విశ్వశాంతి యాగము కర్నూలు నగరంలో నిర్వహిస్తున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. గత నెల 20 తేదీ నుండి ఈనెల 16వ తేదీ వరకు జరిగే విశ్వశాంతి మహాయాగ శోభాయాత్రను ఆయన ఈరోజు స్థానిక వినాయక ఘట్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పూర్వం ప్రజల క్షేమం కొరకు ఆనాటి రాజులు యజ్ఞాలు, యాగాలు నిర్వహించే వారిని తెలిపారు. ఆనాటి ఆచార సాంప్రదాయాల ప్రకారం నేడు శ్రీశ్రీశ్రీ కృష్ణ పరంజ్యోతి స్వరూపానంద స్వామి గారి ఆధ్వర్యంలో ఎన్నో వ్యయప్రయాసల కోర్చి కర్నూల్ నగరంలో విశ్వశాంతి మహా యజ్ఞాన్ని నిర్వహించడం కర్నూలు ప్రజల పూర్వజన్మ సుకృతమని అన్నారు. నగరంలోని ప్రజలందరూ యాగశాలను సందర్శించి మహా యజ్ఞంలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని టీజీ వెంకటేష్ కోరారు. మళ్లీ ఎప్పటికోగాని లభించని ఈ అరుదైన అవకాశాన్ని నగర ప్రజలే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎన్నో లక్షల రూపాయలు ఖర్చు పెడితే గాని చేయలేనటువంటి యజ్ఞాలను ఈ యాగ స్థలంలో భక్తులు ఉచితంగా నిర్వహించుకోవచ్చు అని ఆయన తెలిపారు. నగర ప్రజలు యాగశాలకు విచ్చేసి భగవంతుని కృపా కటాక్షం పొందాలని స్వామీజీ కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు ప్రతాప్ రెడ్డి, నాగోజిరావు, మురళి, వాసుదేవయ్య తదితరులు పాల్గొన్నారు..

క్రిష్ణగిరిలో.. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనీఖీలు

: బాల్యవివాహాలను అరికట్టాలి,వందశాతం అక్షరాస్యత సాదించాలి

క్రిష్ణగిరి, మార్చి4, ప్రభాతవార్త :

క్రిష్ణగిరి మండలంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా సిరి ఆకస్మిక తనీఖీలు బుధవారం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ క్రిష్ణగిరి బాల్య వివాహాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు.దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణం అన్నారు.వైద్య ఆరోగ్య శాఖ,అంగన్‌వాడి ,ఆశాకార్యకర్తల లోపం అన్నారు.దీనిపై ఉన్నాతాదికారుల పర్యవేక్షణ లోపం ఉందన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను సందర్శించి రికార్డులను పరిశీలించారు. మండల వైద్యాధికారి సురేశ్‌కుమార్ కుమార్ అడిగి వివరాలు తెలుసుకున్నారు. క్రిష్ణగిరి మండలంలో 18 సంవత్సరాల వయస్సులోపు ఉన్న మహిళలు గర్భవతులు న్నారు.దీనిపై అంగన్‌వాడి, ఆశాకార్యకర్తలు,వైద్యశిబ్బంది ఏమి చేస్తున్నారు అని వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవగాహన కల్పించి బాల్యవివాహాలను పూర్తిగా నివారించేలా చర్యలు చేపట్టాలన్నారు .ప్రజలకు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.అలసత్వం వహిస్తే చర్యలు తప్ప వన్నారు.దీనిపై అంగన్‌వాడి,ఆశాకార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు.ప్రజల్లో బాల్యవివాహాలపై సదస్సులు

నిర్వహించి వీటిని అరికట్టాలన్నారు.అన్నిశాఖల అదికారుల సమన్వయంతో వీటిని నివారించాలన్నారు.సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తం చేయాలన్నారు. మలేరియా, డెంగ్యూ,కాన్సర్ వంటి ప్రమాదకర జబ్బుల గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.బాల్య వివాహాలను నివారించడానికి ఆర్.డి.ఓ,ఐ.సి.డి.యస్ చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఎం. హెచ్.ఓ భాస్కర్‌రాజు,పత్తికొండ ఆర్.డి.ఓ ఇన్‌ఛార్జ్ ఆర్.డి.ఓ కొండయ్య,ఆదోని ఇన్‌ఛార్జ్ సబ్ కలెక్టర్ అజయ్.ఐ.సి.డి.యస్ పి.డి విజయలు పాల్గొన్నారు. తదనంతరం వయోజన విద్యాకేంద్రంను పరిశీలించారు. అక్కడ విద్యనేర్చుకుంటున్న వయో జనులతో ఆమె ముచ్చటించారు.మీ విద్యాభ్యాసం ఎలా కొనసాగుతుందని అడిగి తెలుసు కున్నారు.వారు పరీక్షలు ప్రాసినటువంటి పత్రాలను పరిశీలించారు. వందశాతం అక్షరాస్యత సాదించడానికి కృషిచేయాలని అదికారులకు సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యలయంను సందర్శించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. రైతుల ను కార్యలయాల చుట్టు తిప్పుకోకుండా వేగవంతంగా పనులు చేసేలా ఉండాల న్నారు. ఈ కార్యలయంలో యం.పి.డి.ఓ మోహన్‌కుమార్, వెలుగు ఏ.పి.యమ్ మహేశు తదితరులు పాల్గొన్నారు.

ఆటో బైక్ డీ

- ఇద్దరు మైనర్‌లకు విరిగిన కాళ్లు చేతులు
- మరో ఇద్దరికి తీవ్రగాయాలు

గోనెగండ్ల,మార్చి,4,ప్రభాతవార్త

మండల కేంద్రమైన గోనెగండ్ల గ్రామ శివార్లలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. అందులో ముగ్గురుకి కాళ్లు,చేతులు విరగగా,మరో వ్యక్తికి తలకు తీవ్రగాయమైంది. పోలీసులు అందించిన సమాచారం మేరకు కులుమాల గ్రామానికి చెందిన ఆటో(ఏపీ 37,టీడీ 64270 చిన్నమరివీడుకు చెందిన ఎల్లప్పను,కులుమాల గ్రామానికి చెందిన కొండప్పను ఎక్కించుకొని గోనెగండ్ల నుంచి

కులుమాలకు బయలు దేరింది.అదే సమయంలో గోనెగండ్లకు చెందిన కురువ రంగన్న కుమారులు కురువ మునిస్వామి, కురువ రఘు ఇద్దరు మైనర్ బాలురు కులుమాల సమీపంలో ఉన్న తమ పొలం పనులను ముగించుకొని ద్విచక్రవాహనంలో గోనెగండ్లకు బయలు దేరారు.గోనెగండ్ల శివార్లలోని ఎల్లెల్సీ పిల్లకాలువ దగ్గర ఉన్న క్రాసింగ్ దగ్గర గోనెగండ్ల నుంచి బయలు దేరిన ఆటో,కులుమాల పోలం నుంచి బయలు దేరిన ద్విచక్రవాహనం డీకొన్నాయి.ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ఉన్న కురువ మునిస్వామి, కురువ రఘుకు కాళ్లు,చేతులు విరిగాయి.అలాగే ఆటో ఉన్న ఎల్లప్పకు కూడా కాలు విరిగింది. కొండప్పకు తలకు తీవ్రగాయాలయ్యాయి.వారిని చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.పోలీసులు విచారణ చేసి కేసు నమోదు చేస్తున్నారు.

డిఐజీ కోయ ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి జిల్లా అధ్యక్షురాలు

కర్నూలు హాస్పటల్ మార్చి 4 ప్రభాతవార్త :

ఈ రోజు కర్నూలులోని క్యాంప్ కార్యాలయంలో కోయ ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు గుడిసె ఆది కృష్ణమ్మ, కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు. ఈ సందర్భంగా జిల్లాలో అతిపెద్ద పండుగలు జరుగుతున్న సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితులు, ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలు మరియు పార్టీ కార్యక్రమాల సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఆమె డిఐజీ తో విస్తృతంగా చర్చించారు. ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని పేర్కొంటూ, పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు.

రాయలసీమ యూనివర్శిటి కాసులను కాజేస్తున్న రిజిస్ట్రార్‌ను తొలగించాలి..

- రిజి స్ట్రార్‌ను తొలగించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం
- ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఎ, పీడీఎస్‌యు, ఆర్‌పీఎస్ఎఫ్ సంఘాల డిమాండ్

కర్నూలు విద్య, మార్చి 4, ప్రభాతవార్త.: రాయలసీమ యూనివర్శిటి కాసులను కాజేస్తున్న రిజిస్ట్రార్‌ను తక్షణమే తొలగించి యూనివర్శిటిని కాపాడాలని పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కె భాస్కర్, ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి ఎస్ నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ శరత్‌కుమార్, ఆర్పీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజులు డిమాండ్ చేశారు. బుధవారం వారు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పరిపాలన భవనాన్ని ముట్టడించి రిజిష్టర్‌ను తొలగించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్శిటి తరచూ అవినీతి అక్రమాలకు అధికారులు అడ్డాగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్శిటి అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను పూర్తిగా సొంత ఖాతాలోకి మళ్లించుకొని విద్యార్థులను ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. యూనివర్శిటి పరిధిలో ఉండే ఫీజులను పెంచి వాటిని వాటిని సొమ్ము చేసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. టెండర్ల కేటాయింపులో రిజిష్టర్ అన్ని తానై నడిపించి అనుకూలంగా ఉన్నవారికి కాసులు ముట్టచెపి ఎనవారికి కాంట్రాక్టులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. కమిటీలు అన్నికూడ రిజిష్టర్ సిఫారసు చేసే వ్యక్తులే, కమిటీ సభ్యులుగా ఉంటున్నారని కీలక విషయల్లో వారికి అనుకూలంగా వ్యవహరించాలని ఒత్తిడి చేయడం జరుగుతుదన్నారు. రిజిస్ట్రార్ వ్యవహారంపై వీసీకి పలుమార్లు ఫిర్యాదు చేసినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని గతంలో కాన్వకేషన్ నిర్వహణ కారణంగా కొనసాగిస్తున్నామని, కాన్వకేషన్ అనంతరమే నూతన రిజిస్ట్రార్ నియమిస్తామని హామి ఇచ్చి నేటికి ప్రస్తుత రిజిస్ట్రార్‌నే కొనసాగించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుత రిజిస్ట్రార్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నిత్యం వివాదాలకు కేంద్రబిందువుగా ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారం అంతా తీసుకెళ్లిన చర్యలు తీసుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ఉన్నత విద్యామండలి, వీసీ స్పందించి తక్షణమే రిజి స్ట్రార్‌ను తొలగించాలని లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనేక ప్రత్యక్ష ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ, ఏఐఎస్ఎఫ్ యూనివర్శిటి నాయకులు హరిష్, రాజు, ఈశ్వర్, ఏఐఎస్ఏ నాయకులు రాము, ఆర్పీఎస్ఎఫ్ నాయకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్.. రాజీనామా..!

(మొదటి పేజీ తరువాయి) : ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశాన్ని భగ వంతుడు కల్పించినాడని,ఐదేళ్ల క్రితం అప్పటి వైఎస్ఆర్సీపి నుంచి ఆత్మకూరు మున్సి పల్ చైర్ పర్సన్‌గా ఎన్నికై సేవ చేసే అవకాశం కల్పించారన్నారు. ప్రస్తుతం తనకు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్ గా ఎంపికైనట్లు తెలిపారు.ప్రభుత్వ వైద్యురాలి గా బాధ్యతలు చేపట్టడానికి ముందస్తుగా తన పదవికి రాజీ నామా చేస్తున్నట్లు మీడియాకు వెల్లడించారు. వైఎస్ఆర్సీపి పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. శక్తి వంచన లేకుండా గడిచిన ఐదు సంవత్సరాలలో ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేశానని చేశానన్న అభివృద్ధికి కృషి చేశానన్న చైర్పర్సన్ వివరించారు.తన రాజీనామాను ఆత్మకూరు మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ అందజేశారు.రాజీనామా పత్రాన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి పంపించినట్లు తెలిపారు.ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మరుఫ్ ఆసియా రాజీనామా పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు పంపించినట్లు మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ తెలిపారు.

తాత్కాలిక ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్..ఎవరు..!?

(మొదటి పేజీ తరువాయి) : పాలక మండలిలో ఉన్న కౌన్సిలర్లలో కొందరికి ఒక్కరోజైనా మున్సిపల్ చైర్మన్ అయ్యే కళ నెరవేరుతుందని ఆశతో పావులు కదుపుతున్నారు గతంలో కొందరు వైసీపీ పార్టీకి చెందిన కౌన్సిలర్లు చైర్మన్ పీఠం కావాలని ఆశగా ఎంతో ఎదురు చూశారు అయితే పార్టీ అధిష్టానం నిర్ణయం ఒప్పుకోకపోవడంతో మరోవైపు జిల్లా అధికార యంత్రాంగం ఆమోదించకపోవడంతో చైర్మన్ గా డాక్టర్ మారుఫ్ ఆసియా నే కొనసాగించారు త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు జరిగే వరకు తాత్కాలిక చైర్మన్ నియమించేందుకు చొరవ తీసుకుంటారా లేక ప్రజా సమస్యలతో అవసరం లేదు అంటూ 13 రోజులలో అత్యవసర కౌన్సిల్ సమావేశం జరిగితే కూటమి అధికార పార్టీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి రాజకీయ చతురతను ప్రదర్శిస్తాడో వేచి చూద్దాం..!

ఏసీబీ ట్రాప్‌లో..నెక్ట్సెవరో..!?
ఏసీబీ ట్రాప్ నెక్ట్స్ ఎవరనేది..?

(మొదటి పేజీ తరువాయి) : ఇప్పుడు ఎమ్మిగనూరులో హాట్ టాపిక్ గా మారింది... ఇందులో ప్రధానంగా మూడు శాఖల పై ఏసిబి అధికారులు నిఘా ఉంచి నట్టు సమాచారం.జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అవినీతి అధికారులను టార్గెట్ చేస్తూ ఏసీబీ నిఘా పెంచడంతో అధికారుల్లో ఆందోళన కలుగుతోంది. ఏసీబీ అధికారుల వరుసదాడులు జరుగుతున్నట్లు ప్రచారం నెలకొ నడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అప్ర మత్తమయ్యారు. దీంతో ఎమ్మిగనూరులో రిజిస్ట్రేషన్ శాఖ, మున్సిపల్ శాఖ, ఎక్సైజ్ శాఖల అధికారులపై ఏసీబీ నిఘా ఉంచి నట్టు తెలుస్తుంది. దీంతో మిగితా శాఖ ఉద్యోగులు కూడ అప్రమత్తమవుతున్నారు. ప్రతిరోజు ఎక్కడ, ఏప్రాంతం, ఏశాఖ నుంచి ఏసీబీ అధికారులకు ట్రాప్ అయినట్లు వినవలసి వస్తుందోనని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. **ఎమ్మిగనూరు పై ప్రత్యేక దృష్టి..? :** రెవెన్యూ పరంగా ఎమ్మిగనూరు ఎక్కువ ఆదాయ వనరులు నిండుగా ఉంటాయన్న ఉద్దేశంతో ఎక్కువమంది ప్రభుత్వ అధికారులు ఎమ్మిగనూరు ప్రభుత్వ శాఖలలో పనిచేయడా నికి మొగ్గుచూపుతూ ఉంటారు. ఏసీబీ అధికారులు ఇక్కడ పనిచేసి ఆదాయానికి మించి ఆస్తులున్న ప్రభుత్వ అధికారుల చిట్టా తయారు చేస్తున్నారని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అక్రమ ఆస్తులను కూడబెట్టుకున్న అధికారులు వివిధ శాఖల్లో కలిపి పెద్ద మొత్తంలో ఉన్నారని సమాచారం ప్రభుత్వానికి అందింది. వారి వివరాలన్నీ సేకరించి దగ్గర పెట్టుకున్నట్లు సమాచారం. వారిపైన ఎప్పుడైనా దాడులు జరపొచ్చని సమాచారం. **దొరికితేనే దొంగలు...! :** ఎమ్మిగనూరులో ప్రభుత్వ శాఖలలో ఈ మధ్యకాలంలో అవినీతి ఎక్కువ ఉందని భావిస్తున్న శాఖల్లో ఎక్సైజ్ శాఖ, రెవెన్యూ, పోలీస్, రిజిస్ట్రేషన్, మునిసిపల్ శాఖలు ముందున్నయని చెబుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు అంటే నెలనెలా జీతాల మీద ఆధారపడి జీవిస్తారనే అభిప్రాయం ఉంది. కానీ, రూ.వందల కోట్ల ఆస్తులు. లభ్యం కావడం చూసి ముక్కున వేలు వేసుకుంటు న్నారు. దొరికితే దొంగ.. దొరక్కుంటే దొర అన్నట్టు ఉంది. ఎమ్మిగనూరు కు బదిలీ పై వచ్చిన అధికారులు అనతికాలంలోనే భారీగా డబ్బు సంపాదించుకున్నారనే ఆరోపణలు నిజమవుతున్నాయి. దొరికిన తిమింగళాలు కొన్నేనని.. దొరకాల్సినవి మరెన్నో ఉన్నాయని తెలుస్తోంది. ప్రభుత్వం మరింత సీరియస్ గా వ్యవహరించి ఏసీబీ దాడులు పెంచి..ఉద్యోగంలో చేరకముందు ప్రభుత్వానికి ఇచ్చిన ఆదాయపు ఆస్తుల వివరాలు.. ప్రస్తుతం (బినామీ) పేర్లపై ఉన్న ఆస్తుల వివరాలను పూర్తి స్థాయిలో తీగలాగితే మరికొంత మంది అక్రమ ఆస్తులు బయటికి వస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఎమ్మిగనూరు ఎక్సైజ్ శాఖ లో ఇద్దరు అవినీతి అధికారుల ఆస్తులు పై ఆరా తీస్తే ఆదాయానికి మించిన ఆస్తులు బయటికి వస్తాయని పలువురు కోరుతున్నారు. **ఏసీబీ వద్ద అక్రమార్కుల చిట్టా..? :** ఎమ్మిగనూరు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అవినీతి అధికారుల చిట్టా ఏసీబీ చేతికి చిక్కిందని ప్రచారం సాగుతోంది. చాలా శాఖలో అవినీతి అధికారులు ఇష్టారీతిగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఎమ్మిగనూరుపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గత కొన్ని నెలల క్రితం రెవిన్యూ కార్యాలయంలో ఇద్దరు, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. గతంలో ఎక్సైజ్ శాఖ లో కూడ కొంతమంది అధికారులు ఏసిబి అధికారులకు మద్యం దుకాణాల నుంచి భారీ మొత్తంలో లంచం తీసుకుంటూ చిక్కారు. ఏసిబి అధికారులకు చిక్కింది కొంతమందే..వారికి దొరకకుండా బినామీ పేర్లతో అక్రమాస్తులను కూడబెట్టుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా లంచాలకు రుచి మరిగిన ఎక్సైజ్ శాఖలో ఓ (మత్తులో ఉండే) అధికారి ఎమ్మిగనూరుకు వచ్చిన అనతికాలంలోనే కోట్లకు పడగలెత్తినట్లు సమాచారం. అక్రమ సంపాదనతో వచ్చిన డబ్బులు బినామీ పేరుపై నందవరం మండలంలో ప్లాట్లు కొనుగోలు చేసేందుకు సిద్ధమైనట్టు సమాచారం. అంతేకాకుండా జిల్లాలో కూడ కోట్లు విలువ చేసే ఇళ్లు కూడ నిర్మించినట్టు సమాచారం. తన స్వంత జిల్లాలో కూడ కోట్లు విలువ చేసే భూములు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో వారు సంపాదించిన అక్రమాస్తులను కాపాడుకునేందుకు అప్రమత్తం అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన దివ్యాంగ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు హిమ గణేష్

- దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సాహిస్తాం..డా.రవికృష్ణ

నంద్యాల హాస్పటల్,మార్చి 4,ప్రభాతవార్త: జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలకు నంద్యాల జిల్లా నుండి దివ్యాంగ క్రీడాకారుడు హిమగణేష్ ఎంపిక అయ్యారు. జిల్లాలోని బనగానపల్లె లో వెటర్నరీ అసిస్టెంట్‌గా విభిన్న ప్రతిభావంతుడైన హిమగణేష్ విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ లో నంద్యాల జిల్లా తరుపున పాల్గొని అత్యంత ప్రతిభ కనపరిచి విజేతగా నిలిచాడు. ఈ నెల ఆరవ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న ఏడవ జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలలో రాష్ట్ర జట్టు తరపున పాల్గొనడానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర .రవికృష్ణ. కార్యదర్శి ఎం.సి.వి.రమణయ్య హిమ గణేష్ ను శాలువకప్పి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా డా.రవికష్ణ మాట్లాడుతు గణేష్ జాతీయస్థాయి పోటీలలో కూడా విజేతగా నిలిచి రాష్టానికి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. దివ్యాంగులు క్రీడలలో పాల్గొనాలని ఆసక్తి ఉన్నవారు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ను సంప్రదించాలని ఆయన తెలిపారు. క్రీడలలో ప్రతిభావంతులను ప్రోత్సాహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళారాదన కార్యనిర్వాహక కార్యదర్శి సోనీ నటులు ఎస్.ఆర్.ఎస్.ప్రసాద్, నంద్యాల లైన్సక్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, రిటైర్డ్ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ఆశోక్‌కుమార యాదవ , కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, కార్యాలయ కార్యాదర్శి అలా మధు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మి తండా కర్బరీగా రాజు నాయక్ ఏకగ్రీవ ఎన్నిక

తుగ్గలి,మార్చి 4,ప్రభాతవార్త : మండల పరిధిలోని లక్ష్మితండా గ్రామానికి కొత్త కర్బరీగా (పెద్ద మనిషి)గా రాజునాయక్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. లక్ష్మి తండాలోని పెద్దలు గ్రామస్తులందరూ ఏకాభిప్రాయంతో ఆయనను ఈ భాధ్యతకు ఎంపిక చేసినట్లు వారు ప్రకటించారు. ఇటీవల ఆయన తండ్రి మరణించడంతో చిన్న కుమారుడైన రామవత్ రాజు నాయక్‌ను కర్బరీగా గిరిజనులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ టిడిపి నాయకుడు మీటు నాయక్ నూతన కర్బరీ రాజునాయక్ దంపతులను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తండా అభివృద్ధికి ప్రజల మద్య ఐక్యతను పెంపొంధించడానికి రాజ నాయక్ కృషిచేయాలన్నారు. తండాలోని సమస్యల పరిష్కారంలోను, సాంప్రదాయాలను, కాపాడటంలోను కర్బరీ పాత్ర కీలకమని ఆయన తెలిపారు. పలువురు గిరిజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ వినికిడి దినోత్సవ కార్యక్రమం

నంద్యాల హాస్పటల్,మార్చి 4,ప్రభాతవార్త: జిల్లా సత్వర చికిత్స కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యవాఖ అధికారి డా.ఆర్.వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుదవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాదికారి మాట్లాడుతు మన నత్యి జీవన విధానం జీవనశైలిలో, వినికిడి జ్ఞానం ద్వారా మనం మాట్లాడడం నేర్చుకోవడం, వినడం, ఆలోచనలు ఇతరులతో పంచుకోవడం, ప్రమాదాల్ని పసిగట్టోడం వంటి పన్నులు సాధ్యమవుతాయని కావున మన జ్ఞానేంద్రియాలలో ఒకటైన చెవి అత్యంత ముఖ్యమైటువంటి జ్ఞానేంద్రియాం అని తెలియజేశారు. చిన్న పిల్లలు వారి యొక్క చెవి వినికిడిని తల్లిదండ్రులకు చెప్పలేరు.కావున ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి జిల్లా సత్వర చికిత్స కేంద్రంను సంప్రదించి అక్కడ ఉన్నటువంటి వైద్యాధికారులను మరియు ఆడియాలజిస్ట్, స్పీచ్ థెరఫిస్టులను కలిసి చిన్న పిల్లలకు వినికిడిని పరిక్షించుకోవాలని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సత్వరచికిత్స కేంద్ర జిల్లా ప్రోగ్రాం అధికారి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మందులను అరికట్టడంలో ఫార్మస్యూటికల్ అనాలసిస్ పాత్ర కీలకం

కర్నూలు విద్య, మార్చి 4, ప్రభాతవార్త.: క్లస్టర్ విశ్వవిద్యాలయం, కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో కెమిస్ట్రీ విభాగం అధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఫార్మస్యూటికల్స్ అనాలసిస్‌పై హ్యాండ్స్ అన్ శిక్షణ కార్యక్రమం డిబిటి స్టార్ కాళాశాల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈకార్యక్రమంలో కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు') నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మార్కెట్‌లో లభించే వివిధ రకాల మందుల నాణ్యతను మరియు స్వచ్ఛతను పరిక్షించే విధానంపై ప్రయోగాత్మక శిక్షణ కార్యక్రమం శాంతిరాం ఫార్మసీ కళాశాల నుండి విచ్చేసి ఆచార్య ఎల్ శివశంకర్‌రెడ్డి, స్పెక్ట్రోఫోటోమీటర్ పరికరం ఉపయోగించి ఔషదాల నాణ్యతను ఎలా అంచనా వేయాలో వివరించడం జరిగింది. ఈశిక్షణలో భాగంగా మెడికల్ షాపుల్లో లభ్యమయ్యే ఔషధాలను సేకరించి ప్రయోగాత్మకంగా క్రియాశీల పదార్థాలు సరైన పరిమాణంలో ఉన్నాయా లేదా అని ఎలా నిర్ధారించాలో చక్కగా వివరించారు. మందుల స్వచ్ఛతను గుర్తించడంలో స్పెక్ట్రోఫోటో మెట్రి పద్ధతి అత్యంత వేగవంతమైన పద్ధతి మరియు ఖచ్చితమైనదని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె వెంకటరెడ్డి, కెమిస్ట్రీ విభాగాధిపతి, డా.కె కల్పన, డా.కె చంద్రరేఖ, డా.సిహెచ్ స్రవంతి, డా.ఎన్ రామిరెడ్డి డా.ఎంవిఎస్‌వి ప్రసాద్‌గుప్తా, డా.కె ప్రభావతి, డా.ఏ సునీత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జైన్ ఇరిగేషన్‌ను సందర్శించిన పాములపాడు మోడల్‌స్కూల్ విద్యార్థులు

పాములపాడు, మార్చి 4, ప్రభాతవార్త: జూపాడుబంగ్లా మండలంలోని జైన్ ఇరిగేషన్ పరిశ్రమను బుధవారం పాములపాడు మోడల్‌స్కూల్ విద్యార్థులు సందర్శించారు. ప్రభుత్వం నూతనంగా 6 నుంచి 9 తరగతి విద్యార్థులకు పాలిటెక్నికల్ లాంటి సాంకేతిక విద్య కోర్సును, ఒకేషనల్ కోర్సులను ప్రవేశపెట్టింది. దీనికి అనుగుణంగా పాఠ్యంశాలలో ప్రధాన మొదటి అధ్యాయనంలో వ్యవసాయ అనుబంధ విషయాలపై ప్రత్యేక పాఠ్యంశం చేర్చారు. ఈమేరకు వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పాములపాడు మోడల్‌స్కూల్ ఎడ్యుకేషన్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో జైన్ పరిశ్రమలోని వ్యవసాయ అనుబంధం బిందు తుంపర్ల సేద్యంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో జైన్ పరిశ్రమ ఇంచార్జీ మహేష్, లైజనింగ్ ఆఫీసర్ మౌలాలి, వ్యవసాయ నిపుణులు శ్రావన్‌కుమార్, షాషిర్ బాష, చైతన్య, రఫీ, రాఘవేంద్ర, విల్సన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యతను నిర్మూలించడమే అక్షరాంధ్ర లక్ష్యం..!

కొత్తపల్లె, మార్చి 4, ప్రభాతవార్త.: నిరక్షరాస్యతను నిర్మూలించడమే అక్షరాంధ్ర ప్రధాన లక్ష్యమని ఎంపీడీవో మేరి అన్నారు. ఆమె బుధవారం మండలంలోని కొత్తపల్లి, లింగాపురం గ్రామ పంచాయితీల్లో అక్షరాంధ్రలో భాగంగా నిరక్షరాస్యులకు పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తపల్లె గ్రామ పంచాయితీలో 132 మంది, లింగాపురంలో 106 హాజరయ్యారన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ప్రభుత్వం నుండి సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. వయసుకు సంబంధం లేకుండా అక్షరాస్యత వల్ల భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలు ప్రతిఒక్కరు గుర్తించాలని ఆమె కోరారు. ప్రతినిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసేందుకు ప్రభుత్వం ఈకార్యక్రమం చేపట్టిందన్నారు. ఉపాధి హామి ఏపీవో విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఒంటెవెలగల అగ్నిప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయి తీవ్ర అస్తినష్టం

నంద్యాల, మార్చి 4, ప్రభాతవార్త , ప్రతినిధి: గోస్పాడు మండలం ఒంటెవెలగల గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ ఖాసీం బాష ఇంటిలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయి తీవ్ర ఆస్తినష్టం జరిగింది. ఈవిషాదకర సంఘటన తెలిసిన వెంటనే ఎన్ఎండి ఫీరోజ్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ బాధితులకు పార్టీ తరుపున అన్నివిధాలుగా అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని భరోసా కల్పించారు.

పేదలకు జీవనోపాధి కల్పించాలి

- ఏపీ రైతు వ్యవసాయ కార్మిక సంఘం

కొత్తపల్లె, మార్చి 4, ప్రభాతవార్త: గతంలో పేదలు అనుభవించిన రిజర్వు భూముల్లో అటవీశాఖ అధికారులు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు జీవనోపాధి కల్పించాలని పాత చెంచుగూడెంలో గిరిజనులకు నివాసం ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించాలని ఏపీ రైతు సంఘం అధ్యక్షులు ఏ రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, డిఎఫ్‌వో విఘ్నేష్ అప్పన్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు బుధవారం శివపురం గ్రామంలో అటవీశాఖ అధికారులు, గ్రామస్థులతో సమావేశమై రిజర్వు భూములను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం నుంచి దాదాపు ఐదువందల ఎకరాల భూమిని శివపురం గ్రామంలోని నిరుపేదలు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. 2002లో అప్పటి ఎఫ్ఆర్ఓ ఈ భూములు ఫారెస్టు భూములంటూ రైతులు సాగుచేసుకున్న భూములకు ప్రత్యేక కంచను ఏర్పాటుచేసి మొక్కలు నాటించారన్నారు. అప్పటి ఫారెస్టు అధికారులను సిపిఎం పార్టీ నాయకత్వంలో ప్రజలు ప్రతిఘటించారు. 2006లో ఆ భూముల్లో జెండాలు పాతి పేద ప్రజలకు తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తే ఫారెస్టు అధికారులు కేసులు పెట్టారన్నారు. ఈసందర్భంగా ఫలసాయం ఇచ్చేమొక్కలు నాటి జీవనోపాధి కల్పిస్తామని అప్పటి డిఎఫ్‌వో హామి ఇచ్చారని అధికారులు బదిలీకావడంతో ఆ పని అమలు జరగలేదన్నారు. ఇప్పటికైనా ఆ భూముల్లో ఫలసాయం తెచ్చే మొక్కలు నాటి జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గతంలో నివాసం ఉన్న భూముల్లో వారు ఇళ్లు నిర్మించేందుకు అవకాశం కల్పించారని డిఎఫ్ఒకు వివరించారు.

డివిజనల్ అభివృద్ధి అధికారి శివారెడ్డి తనిఖీ



కొలిమిగుండ్ల, మార్చి 4, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండలానికి స్వర్ణ గ్రామ వార్డు జిల్లా అధికారి మరియు డివిజనల్ అభివృద్ధి అధికారి నంద్యాల నుండి శివారెడ్డి తనిఖీలో భాగంగా మండల పరిధిలోని పెట్నికోట గ్రామాన్ని సందర్శించి ఈతనిఖీల్లో పన్ను మరియు పన్నేతరములు ఏవిధంగా వసూలు అయ్యాయో తనిఖీచేశారు. మండలం పన్ను వసూలులో అత్యంత వెనబడిన సందర్భంగా పంచాయితీ కార్యదర్శిని మందలించారు. రెండురోజుల్లో పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేయాలని అదేశించారు. ప్రజలు సహకరించి వారి పన్నుబకాయిలను కట్టాలని కోరారు. ఏకీకృత కుటుంబ సర్వేను పరిశీలించారు. ఇంకా దాదాపు 233 గృహాలను సర్వేయాల్సి ఉందని గుర్తించారు. అందుకు స్వర్ణ గ్రామ ఉద్యోగులపై మండిపడ్డారు. మిగిలిపోయిన గృహాలను అందరు సమానంగా తీసుకొని సర్వే పూర్తిచేయాలని అదేశాలు జారీచేశారు. పంచాయితీ కార్యదర్శి సమన్వయం చేసుకోవాలని సూచించారు. రెండురోజుల్లో సర్వేపూర్తిచేయాలని లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయాన్ని పరిశుభ్రంగా ఉంచకపోవడంతో పంచాయితీ కార్యదర్శిని, సచివాలయ సిబ్బందిని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో దస్తగిరిబాబు, డిప్యూటి ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

ఏకీకృత కుటుంబ సర్వే పూర్తిచేయండి

చాగలమర్రి, మార్చి 4, ప్రభాతవార్త.: ఏకీకృత కుటుంబ సర్వేను త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో తహేర్ ఉశేన్ సచివాలయ సిబ్బందిని కోరారు. స్థానిక పట్టణంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ మరో రెండురోజుల్లో ఏకీకృత కుటుంబ సర్వే పూర్తిచేయాలన్నారు. అలాగే అసెంబ్లీ ఓటర్ల జాబితాను గ్రామ పంచాయితీ పరిధిలోని మజరా గ్రామాల్లో ఓటర్లను తేల్చి అన్‌లైన్ చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటి ఎంపీడీవో తారకేశ్వరి, పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

చాగలమర్రి, మార్చి 4, ప్రభాతవార్త: విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో-2 నయాంతుల్లా కోరారు. మండలంలోని నగళ్ళపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన తనిఖీచేసి వివిధ హాజరు పట్టిలను పరిశీలించారు. మధ్యాహ్నభోజనం తనిఖీచేసి ప్రభుత్వం అందిస్తున్న డొక్కా సీతమ్మ భోజన పథకంలో మెను ప్రకారం రుచికరమైన ఆహారం విద్యార్థులకు అందించాలన్నారు. హెచ్ఎం దావూద్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

దివ్యాంగునికి లయన్స్‌క్లబ్ చేయూత

బేతంచెర్ల, మార్చి 4, ప్రభాతవార్త: పట్టణంలోని దుర్గాపేటకు చెందిన లీలా కుమార్ అనే దివ్యాంగునికి లయన్స్‌క్లబ్ బేతంచెర్ల వారు బుధవారం ట్రైసైకిళ్లు అందించి చేయూత అందించారు. దివ్యాంగుడైన లీలా కుమార్ నడవలేని స్థితిలో ఉండడం కారణంగా ఎక్కడికైనా వెళ్లెందుకు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లెందుకు అనుగుణంగా ఉంటుందనే ఉద్దేశంతో ట్రైసైకిల్‌తో పాటు నిత్యావసర సరుకులను అందించినట్లు లయన్స్‌క్లబ్ ప్రతినిధులు మురళి కృష్ణ, వలి, గోవిందిన్నె బండికారి వెంకటయ్య తదితరులు తెలిపారు.

హాలహర్విలో వాహనాల వేలం

హాలహర్వి, మార్చి 04, ప్రభాతవార్త; మండలకేంద్రమైన హాలహర్వి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం వాహనాలను వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఈశ్వరరావు మాట్లాడుతూ గతంలో వివిధ కేసుల్లో సీజ్ చేసి వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేలంలో 2 కార్లు, 42 మోటార్ సైకిళ్లు, ఒక ఆటో అమ్ముడు పోయాయని తెలిపారు. వాహనాల వేలం ద్వారా రూ.5.25 లక్షలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గోవర్ధన్, అశోక్, అయ్యస్వామి, రంగనాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వేశారు.. వదిలేశారు..

– సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం – క్యూరింగ్ చేయని కాంట్రాక్టర్లు – పట్టించుకోని అధికారులు

హాలహర్వి, మార్చి 04, ప్రభాతవార్త; కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం కోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేస్తుంది. సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనుల్లో నాణ్యత లేక రోడ్లు, డ్రైనేజీ కాలువలు పగుళ్లు ఏర్పడుతున్నాయి. సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.... మండలకేంద్రమైన హాలహర్విలో ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షల నిధులతో గత వారం రోజుల క్రితం సీసీ రోడ్డు వేశారు. అయితే సీసీ రోడ్లు వేసి పది రోజులు అవుతున్నా ఇంతవరకు ఒక్కసారి కూడా క్యూరింగ్ చేయలేదు. దీంతో సీసీ రోడ్లు వేసిన పది రోజులకే పగుళ్లు ఏర్పడ్డాయని ప్రజలు విమర్శిస్తున్నారు. సీసీ రోడ్ల నిర్మాణం పనుల్లో నాణ్యత లేదు, క్యూరింగ్ లేదని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్లు కక్కుర్తి వల్ల సీసీ రోడ్లు నిర్మాణం పనుల్లో నాణ్యత లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తూతూ మంత్రంగా చేపట్టిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

బి టి ఏ ఒప్పందం చిన్న రైతులను నాశనం చేస్తుంది..

: ఏపీ సంయుక్త కిసాన్ మోర్చా కమిటి పిలుపుకు సంతకాలు చేసిన బనగానపల్లె రైతు సంఘాలు

బనగానపల్లె, మార్చి 4, ప్రభాతవార్త : ఏపీ సంయుక్త మోర్చా కమిటీ పిలుపులో భాగంగా భారత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము కి, అనేక విన్నపాలతో, ఎపి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బ రాయుడు, రైతు సంఘం బనగాన పల్లె రైతు సంఘం నాయకులు బి. బాల శేఖర్ సిఐటియు జిల్లా నాయకులు జవి. సుబ్బయ్యల ఆధ్వర్యంలో బనగాన పల్లె రైతులు సంతాకాలు చేసి రిజిస్టర్ పోస్టు ద్వారా రాష్ట్ర పతికి పంపడం జరిగింది.ఈ సందర్భంగా వారు రైతులతో కలిసిమాట్లాడుతూ, భారత అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఏ) పై సంతకం చేయడం వల్ల కలిగే విపరీత మైన నష్టాలపై రైతులకు తెలియ జేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. వాణిజ్య ఒప్పందంపై మన దేశ ప్రధాని నరేంద్ర మోదీని సంతకం చేయ వద్దని, రాష్ట్ర పతికికి రైతుల సంతాకాలతో కూడిన ప్రతులను పోస్టు చేయడ మైనదని తెలిపారు. భారతదేశ వ్యవసాయం మరియు చిన్న ఉత్పత్తి దారులను నాశనం చేసేదిగా ఉంటుందని అన్నారు.బహుళ జాతి సంస్థల దోపిడీకి వ్యవసాయ రంగాన్ని ద్వారాలు తెరవడం ద్వారా దేశ స్వావలంబన, సార్వ భౌమాధి కారాన్ని ప్రమాదంలోకి నెట్టి నందుకు,కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ ను పదవి నుండి తొలగించాలన్నారు. ఈ కోరికలతో బనగాన పల్లె రైతులు సంతాకాలు చేసిన ప్రతులను, రిజిస్టర్ పోస్టు ద్వారా రాష్ట్ర పతికి బుధవారం నాడు పంపడమైనది.ఈ కార్యక్రమంలో కేశవయ్య,, సుబ్బారాయుడు, మద్ధిలేటి,బషీర్, సూర్య బాబు,, రవికుమార్, హనుమంత నాయక్, ప్రకాష్ రమేష్, తదితర రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం కింద పేదలకు పనులు కల్పించాలి

: సిపిఐ మండల కార్యదర్శి శివయ్య

బనగానపల్లె, మార్చి 4, ప్రభాతవార్త : జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు లేని కూలీలకు వెంటనే పనులు కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి శివయ్య డిమాండ్ చేశారు. బుధవారం శివయ్య మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో లో ఉన్నటువంటి అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని అలాగే పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులను విడుదల చేయాలని అన్నారు. ఇవాళ పల్లెల్లో పనులు లేక పస్తులతో చావలేక జానెడు పొట్ట నింపుకోవడానికి చుట్టుపక్కలకిలో మీటర్ల దూరంలో ఉన్న ఊరు గాని ఊరు దాటి ఎంతో దూరం ప్రయాణం చేస్తూ జీవనం కోసం పోతున్నారు ఇవాళ ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి నిన్నటి రోజున దద్దనాల చెరువు దగ్గర ఆటో ప్రమాదవశాత్తు బోల్తాపడడం జరిగింది ఇలాంటి ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నాయి కారణం గ్రామాల్లో ఉపాధి లేక వెళ్తున్నారు ఫిట్నెస్ లేని ఆటోలు పత్రాలు లేని ఆటోలు 18 సంవత్సరాలు నిండకుండానే డ్రైవింగ్ చేస్తున్న యువకుల వల్ల ప్రమాదాలు నెలకొంటున్నాయి. కావున వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. కూలీలకు ఉన్న చోటే పని కల్పిస్తే కూలీలకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. కాబట్టి అధికారులు ఉపాధిహామీ పథకాన్ని వెంటనే అమలు చేసి పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు సీపీఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రి స్వామి మండల అధ్యక్షులు మతేష్ పాల్గొన్నారు.

సమస్త జీవులకు నీరే ప్రాణాధారం బ్రహ్మానంద చారి

బనగానపల్లె, మార్చి 4, ప్రభాతవార్త : మండలం లోని దేవ నగర్ ప్రాథమిక పాఠశాల యందు శ్రీ శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో విద్యార్థులకు రాత పుస్తకాలు పెన్నుల పంపిణీ చేశారు.నీటి యొక్క విశిష్టత వేసవిలో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది . ఈ సందర్భంగా బ్రహ్మానంద చారి మాట్లాడుతూ సమస్త జీవులకు నీరే ప్రణాధారమని మనిషి ఆహారం లేకపోయినా కొన్ని రోజులు బ్రతకవచ్చని నీరు లేకపోతే కష్టమని కాబట్టి ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడాలని నీరు వేస్ట్ కాకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని వ్యవసాయదారుడు కూడా బిందు సేద్యాన్ని అలవాటు చేసుకోవాలని నీటి యొక్క విశిష్టతను వివరించారు ముఖ్యంగా వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వడదెబ్బ నివారణ గురించి వివరించారు అలాగే పక్షులకు జంతువులకు నీటిని అందించాలని కోరారు. అలాగే పాఠశాల హెచ్ఎం కుర్సీద్ బేగం మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు పెన్నులు అందించిన బ్రహ్మానందచారికి కృతజ్ఞతలు తెలిపారు నీటి యొక్క విశిష్టత విద్యా విశిష్టత వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు .పాఠశాల కమిటీ చైర్మన్ వినోద్ కుమార్ అంగడి వాడి టీచర్లు మేరీ ఆయా మహాలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పంటల రక్షణకు చర్యలు చేపడతాం..

కొత్తపల్లె, మార్చి 4, ప్రభాతవార్త.ః అడవి మృగాల నుండి రైతులు సాగుచేసిన పంటల రక్షణకు చర్యలు చేపడతామని ఆత్మకూరు డివిజన్ డిఎఫ్ఓ విష్ణేష్ అప్పన్ అన్నారు. ప్రతియేటా అడవి మృగాల దాడిలో పంటలు నష్టపోయి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని అటవీశాఖ అధికారులను కోరడంతో ఆయన బుధవారం శివపురం చెంచుగూడెం సమీపంలో అటవీశాఖ సరిహద్దు ప్రాంతాల్లో పొలాలను పరిశీలించారు. ముందుగా అడవి మృగాల స్థావరాలు, రాకపోకలను గమనించేందుకు కెమెరాలు ఏర్పాటు చేయాలని అటవీశాఖ సిబ్బందికి ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఫారెస్టు అధికారులు ఎస్ఎస్ఓ జ్యోతి స్వరూప్, ఎఫ్బివో కృష్ణకాంత్, రాంబాబు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షలు అంటే భయం ఎందుకు !

– ఎంఈఓ సుభాన్

పగిడ్యాల, మార్చి 4,ప్రభాతవార్త : మండల కేంద్రమైన పగిడ్యాల కస్తూర్భాబాలికల విద్యాలయంలో 10వతరగతి విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ అవగాహన కల్పించారు. బుధవారం కస్తూర్భా బాలికల పాఠశాలను మండల విద్యాశాఖాధికారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వతరగతి పరీక్షలు అంటే భయం ఎందుకనీ ప్రశ్నించారు. ఎస్సిఈఆర్టి వారు సరఫరా చేసే మోడల్ పేపర్లను వారం వారం పరీక్షలు నిర్వహించడం జరిగింది. కావున వాటిని క్షుణ్ణంగా చదువుకు కొని పరీక్షలు బాగా రాస్తే మంచి మార్కులు వచ్చేఅవకాశంవుందన్నారు. విద్యార్థినీలు పరీక్షలకు ముందు ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలనీ, జిక్‌పుడ్స్ నూనెపదార్థాలు తక్కువ మోతాదులో తీసుకోవాలన్నారు. పాలు,పెరుగు, మజ్జిగ లాంటివి తీసుకోవడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించి పరీక్షలుబాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ సూచించారు. ప్రిన్సిపాల్ ఉష, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

పగిడ్యాల జెడ్పీపాఠశాలలో స్టడీఅవర్‌ను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి నగేష్

పగిడ్యాల, మార్చి 4, ప్రభాతవార్త : పగిడ్యాల జెడ్పీపాఠశాలలో 10వతరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేకంగా నిర్వహిస్తునన స్టడీ అవర్‌ను బుధవారం ఉదయం మండల ప్రత్యేక అధికారి పట్టుపరిశ్రమ డిప్యూటీ డైరెక్టర్ నగేష్ పరిశీలించారు. హిందీ టీచర్ తమ సబ్జెక్టుకు సంబంధించి గ్రాడ్ టెస్టును పరిశీలించారు. అనంతరం విద్యార్థులు పరీక్షలకు ఏలా ప్రిపేర్ అవుతున్నారనీ బయాలజీ, కెమిస్ట్రీ సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థులను పలుపశ్నలు వేసి సమాధానం రాబట్టారు. డా క్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాలలో అధివారం ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ప్రవేశపరీక్ష గురించి ప్రశ్నపత్రంలోని ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. ఈకార్యక్రమంలో జెడ్పీపాఠశాల హెచ్ఎం మధుసూధనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి నగేష్ ఏపి మోడల్స్కూల్‌లో నిర్వహిస్తున్న ఇంటర్మీడియెట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అన్ని వసతులు ఉన్నాయా లేదా అనీ ఆరాతీశారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అన్నివసతులు సక్రమంగా ఏర్పాటు చేయడంతో ప్రత్యేక అధికారి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రాతకోట జెడ్పీపాఠశాలను సందరి ్శంచారు. 10వతరగతి చదువుతున్న విద్యార్థుల విద్యాబోధనపై పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు సర్వజ్ఞలత టీచర్లతో సమీక్షించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి -2,యర్రం మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబులెన్సులో కవలలకు జన్మనిచ్చిన సంధ్య..

: 7 నెలల్లోనే పురుడు పోసుకోవడం విశేషం..

అగసనూరు (కోసిగి), మార్చి 4, ప్రభాతవార్త : పురుడు దేవుడిచ్చిన వరం..స్త్రీ గర్భం దాల్చినపుడు తాను పొందిన సంతోషాన్ని పలువురికి పంచుతుంది..కాగా గర్భం దాల్చినప్పటి నుండి పురుడు వచ్చే వరకు ఆందోళన పొందుతూనే ఉంటుంది.. కాన్పు సరిగా జరిగితే సరి లేదంటే కష్ట కాన్పు అయితే ఇక దేవుడే రక్షించాల్సి వస్తుంది..అలాంటిది ఏకంగా కవలలకు జన్మనిచ్చి సురక్షితంగా ఉన్న సంధ్య అనే మహిళకు పట్టరాని ఆనందం వ్యక్తం చేస్తోంది.. కోసిగి మండలంలోని అగసనూరు గ్రామానికి చెందిన హరిజన ఆనంద్ భార్య సంధ్య మొదటి కాన్పు పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్సుకు సమాచారం ఇచ్చారు..అంబులెన్సులో ఆమెను చేర్చి ఆదోని తీసుకెళ్తుండగా ఆమెను పురిటి నొప్పులు అధికమయ్యాయి.. దీంతో ఈఎంటి రామకృష్ణ నొప్పులతో బాధపడుతున్న ఆమెను ఓదార్చి అందులోనే ఆమెను పురుడు పోసాడు..దీంతో ఆమె ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చింది.. అదీ కూడా ఆడబిడ్డ, మగబిడ్డకు జన్మించారు..అదీకాక పురిటి నొప్పులు పడుతున్న సంధ్యకు ఇది మొదటి కాన్పు కాగా అందులో 7 నెలలోనే కాన్పు కావడం విశేషమని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేసారు.. కాన్పు అయిన సంధ్యతో పాటు ఇద్దరు కవలలు ఆరోగ్యంగా ఉన్నట్లు వారు తెలిపారు.. ఈ 108 అంబులెన్సులో పైలెట్ జగదీష్‌తో పాటు ఆశా వర్కర్ అంబమ్మ ఉన్నారు..ఒకే కాన్పులో కవలలకు పురుడు పోసిన ఈఎంటీ రామకృష్ణను అందరు అభినందించారు..

కర్నూలులో రాష్ట్రస్థాయి బ్రహ్మణ వివాహ పరిచయ వేదిక

కర్నూలు విద్య, మార్చి 4, ప్రభాతవార్త.ః రాయలసీమ బ్రహ్మన ఐక్యవేదిక ఆధ్వర్యంలో కర్నూలు, నంద్యాల జిల్లాల సంక్షేమ సమాఖ్య సహకారంతో బ్రహ్మణ వధువు వరుల వివాహ పరిచయ వేదికను కర్నూలు నగరంలోని నంద్యాల చెక్‌పోస్టు వద్ద గల వి కన్వెన్షన్ హాలు నందు మే 10వ తేది ఆదివారం నిర్వహించబడునని రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు తెలిపారు. ఈసందర్భంగా వివాహ పరిచయ వేదికకు సంబంధించిన కరపత్రాలను మరియు ఇతర వివరాలు త్వరలో తెలుపుతామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా బ్రహ్మణ సంఘం నాయకులు కృష్ణకాంత్, రామకృష్ణ, పద్మనాభరావు, సుబ్రమణ్య ప్రసాద్, కౌశిక్ శర్మ, దేవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం

ఆళ్లగడ్డ, మార్చి 4, ప్రభాతవార్త.ః అహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్స వాల్లో రాష్ట్రస్థాయి వృషభరాజముల బలప్రదర్శన రెండు రోజుల పోటీల్లో గెలుపొందిన వృషభరాజముల యజమానులకు బుధవారం యువనాయకుడు గంగుల ఫణికృష్ణారెడ్డి, గంగుల భరత్‌రెడ్డిలు బహుమతులు ప్రధానం చేశారు. బుధవారం నిర్వహించిన న్యూ కేటగిరి విభాగంలో గుంటూరు జిల్లా మునుగోడుకు చెందిన కొప్పురి శ్రీనివాసరావు వృషభరాజములు మొదటిస్తానంలో నాగుర్ కర్నూలు జిల్లా రాయవరంకు చెందిన అక్షరరెడ్డి వృషభరాజములు రెండవస్థానంలో నిలిచాయి. అదే జిల్లా రాయవరంకు చెందిన ధనుష్‌రెడ్డి వృషభరాజములు మూడవ స్థానంలో కడప జిల్లా గొల్లపల్లికి చెందిన చంద్ర ఓబుల్‌రెడ్డి వృషభరాజములు నాల్గవ స్థానంలో నంద్యాల జిల్లా కోటకందుకూరుకు చెందిన గోడ నరసింహారెడ్డి వారికి ఐదవస్థానంలో ప్రకాశం జిల్లా పుల్లల చెరువుకు చెందిన నక్కా వెంకటేశ్వర్లు, నక్కా శ్రీనివాసులకు చెందిన వృషభరాజములు 6వ స్థానంలో నిలిచిచాయి వీరందరికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలకు కృషిచేస్తున్నవారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు గౌరు శివనాగిరెడ్డి, రాష్ట్ర ఎరుకల సంఘం ఉపాధ్యక్షులు నాసారి వెంకటేశ్వర్లు, ఆళ్లగడ్డ వైస్ ఎంపీపీ నాసారి నరసింహా ప్రసాద్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో ముగిసిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

వెల్దుర్తి, మార్చి 4, ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలోని 23 గ్రామపంచాయతీలలో 1.4.2024 నుంచి 31.3.2025 వరకు జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించి ఎంపిడిఓ,పిఓ సుహాసినమ్మ అధ్యక్షతన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో బుధవారం అధికారులు నిర్వహించారు.ఈ సమావేశానికి డ్వామా పిడి ఇంచార్జ్ మాధవివీలతండ్డి, ఏపిడి పద్మావతి,డివిఓ ఎస్.షకీలాబేగం,ఏవిఓ ఆదినారాయణ, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,ఎస్ఆర్పి రాజు పాల్గొన్నారు.గ్రామపంచాయతీల వారిగా తనిఖీ బృందం సభ్యులు జరిగిన పనులు తనిఖీలో వెల్లడైన విషయాలను చదివి వినిపించారు.ఒక్క రుపాయి పెనాల్టి, రికవరి విధించని జాబితాలో అల్లుగుండు,బుక్కాపురం,చెరుకులపాడు,వెల్దుర్తి గ్రామ పంచాయతీలు ఉన్నాయి.మిగిలిన 19 గ్రామపంచాయతీలన్నీ కలిపి రూ.36,207 రుపాయల రికవరీ, రూ.42,500 రుపాయలు పెనాల్టీ వసూలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుహాసినమ్మ, ఏపిడి పద్మావతి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, ఏపిఓ లక్ష్మన్న,ఇసి కృష్ణ్వీరాజ్, టిఏలు, సిఓలు, సీనియర్ మేట్లు తదితరులు పాల్గొన్నారు.

భువనగాయత్రి మాత ఆలయ శిఖర ప్రతిష్టలకు హాజరుకండి

వెల్దుర్తి, మార్చి 4, ప్రభాతవార్త. : వెల్దుర్తి పట్టణ సమీపంలోని కర్నూలు రోడ్డులో జాతీయరహదారి ప్రక్కన ఉన్న శ్రీభువనగాయత్రిమాత ఆలయంలో నూతనంగా ఆలయ శిఖరం,కలశ ప్రతిష్ట కార్యక్రమాలకు భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం వారు కరపత్రం విడుదల చేవారు. ఈనెల 7, 8న పీఠాధిపతి బాలకృష్ణస్వామి,భువనగాయత్రి ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్.రఘునాథరెడ్డి, శ్రీమతి లక్ష్మీసరోజా,ఐరన్‌షాపు రాముఆచారి, జి.రమణాచలం,శ్రీమతి స్వయంప్రభ,హరిసింహానాయుడు,హరి ఆచారిల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలకు జిల్లాలోని వివిధ ఆలయాల పీఠాధిపతులు,ఆధ్యాత్మికవేత్తలు హాజరవుతున్నారన్నారు.భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

తహసీల్దార్ ఆదేశాలు బేఖాతర్..

– నిద్రమత్తు వీడని పంచాయతీ కార్యదర్శి

మద్ధికెర, మార్చి 04, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్ధికెరలోని మద్దమ్మకుంట సమీపాన భూకబ్జాలు దర్జాగా జరుగుతున్నాయని, మాకు పట్టా ఉన్నప్పటికీ న్యాయం జరగడంలేదని కొందరు పంచాయతీ కార్యదర్శికి గత వారం రోజుల క్రితం లిఖీత పూర్వకంగా ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఇక్కడకు వచ్చి పరిశీలించిన దాఖలాలు లేవని బాధితులు వాపోయారు. సంబంధిత అధికారి నిద్రమత్తు వీడి వచ్చేది ఎప్పుడోనని వాపోయారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ గుండాల నాయక్ బుధవారంనాడు ఉదయం ఆ స్థలాన్ని పరిశీలించారు. అక్కడ బండలు నాటోద్దని ఆదేశాలు జారీ చేశారు. అయితే మండల మెజిస్ట్రేట్ ఆదేశాలను కూడా బేఖాతర్ చేసి సాయంత్రంలోపు బండలు నాటి మమ అనిపించారు. అధికారులు భూ కబ్జాదారులపై కేసులు పెడితే కానీ వారు భయపడరని గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని వినతి

దేవనకొండ, మార్చి 04, ప్రభాతవార్త; మండలంలోని కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన రైతులు. టీడీపీ నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున టీడీపీ పార్టీ చేపట్టిన గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా ఆలూరులో టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి కార్యాలయంలో బుధవారం వారు కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున, రైతులు మాట్లాడుతూ లో ఓల్టేజీ కారణంగా తరచుగా రైతుల విద్యుత్ మోటార్లు కాలిపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. కావునా నూతన సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే అందుకు కావాల్సిన భూమిని ఇస్తామని వారు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు స్పందించిన వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉరుకుందుగౌడ్, ఎర్ర కౌలుట్ల, లాలప్ప, విజయుడు, చింతా మధుసూదన్, చింపిరన్న, గొర్ల సుంకన్న, ప్రభాకర్‌గౌడ్, ఎల్లబోయిన సుంకన్న, దేవేంద్రయ్య, మర్యాద రంగన్న, పాపన్న, రవికుమార్, కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ మొబైల్ సేవలు, ఎఫ్‌టిటిహెచ్ సేవలలో అద్భుత అఫర్లు

కర్నూలు మున్సిపల్, మార్చి 4, ప్రభాతవార్త.ః టీ20 ప్రపంచ కప్ జరుగుతున్న సందర్భంగా బిఎస్ఎన్ఎల్ స్పెషల్ అఫర్ కింద ఎస్‌టీవీ16 రీచార్జ్ చేసుకునే వారికి అదనంగా 2 జిబి డేటా పెంచుతూ 4జిబి డేటాను ఒకరోజు అందిస్తుంది. బోనస్ అఫర్లు మార్చి నెలలో రీచార్జ్ చేసుకునేవారికి బిఎస్ఎన్ఎల్ బోనస్ అఫర్లు ప్రకటించింది. వ్యాలిడిటి బోనస్ అఫర్ కింద ఎస్‌టీవీ 997 రీచార్జ్‌చేసుకునేవారికి అదనంగా 14 రోజుల పాటు వ్యాలిడిటి పెంచుతుంది. డేటా బోనస్ అఫర్ కింద ఎస్‌టీవి 485 మరియు పీవి 2399 రీచార్జ్ చేసుకునే వారికి రోజుకు 2 జిబి నుండి 2.5 జిబి వరకు డెటా పెరుగుతుందని కర్నూలు ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ రమేష్ తెలిపారు. అలాగే ఎఫ్‌టీటీహెచ్ సేవలలో బిఎస్ఎన్ఎల్ స్పార్క్ ప్లాన్‌కింద కేవలం 399లకే 50 ఎంబిపిఎస్ స్పీడ్‌తో అపరిమితమైన ఇంటర్నేట్ (3300జిబి వరకు), అపరిమితమైన కాలింగ్ అందిస్తుందని తెలిపారు. ఈఅవకాశాలను వినియోగదారులందరు వినియోగించుకోవాలని పీజీఎం జీ రమేష్ కోరారు.

మేకల దొంగల నుండి రక్షణ కల్పించండి

కొత్తపల్లె, మార్చి 4, ప్రభాతవార్తఃి మేకల దొంగల నుండి రక్షణ కల్పించాలని నాగంపల్లి గ్రామ రైతులు బుధవారం అందోళన వ్యక్తం చేశారు. మల్లిఖార్జున అనే రైతు తన ఇంటి ప్రాంగణంలో కట్టెసిన 25 కేజిల మేకపోతును దొంగలెత్తుకెళ్లారు. అలాగే గత రెండు నెలల వ్యవధిలో నాగేశ్వర్‌రావుకు చెందిన మేక రామచంద్రుడు, మల్లయ్య, గంధం చంద్రుడు, ఎదురుపాడు గ్రామానికి చెందిన సోమేశ్వరుల పోట్టెళ్ళను ఎత్తుకెళ్లారు. దీంతో ఆ గ్రామరైతులు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవల నియోజకవర్గంలో వరుస చోరీలు మేకల దొంగతనాలు జరగడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు.

డోన్ మార్కెట్ యార్డు కోటి 46 లక్షలు సమిష్టి కృషితోనే లక్ష్యం సాధించాం..!

: డిపి మాధవ్ కృష్ణారెడ్డి కార్యదర్శి

డోన్, మార్చి 4, ప్రభాతవార్త : డోన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో సమిష్టి కృషితోనే లక్ష్యాన్ని సేదించామని డోన్ మార్కెట్ యాడ్ కార్యదర్శి డిపి మాదా కృష్ణారెడ్డి అన్నారు బుధవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ శ్రీయుత వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుంటూరు వారు 2025 26 ఆర్థిక సంస్థలకు నిర్దేశించిన మార్కెట్ రుసుం కోటి ..45 లక్షలు గాను ఇప్పటివరకు కోటి 45 లక్షల 94 వేల రూపాయలు రుసుమును వసూలు చేయడమైనదని ఇందుకు ఉన్నతాధికారుల సూచనల మేరకు శ్రీయుత ఆర్జెడియం కడప వారు కార్యదర్శులతో మాసవార సమీక్ష సమావేశంలో తెలియజేసిన సూచనలతో పాటు శ్రీయుత ఆడిడిఎం వారి విజిలెన్స్ విధులకు సంబంధించిన సూచనలు మేరకు మా రెగ్యులర్ ఔట్సోర్సింగ్ సిబ్బంది సమిష్టి కృషితోనే సాధ్యమైందని పేర్కొన్నారు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ వారు సూచనలను పాటించి లక్ష్యాన్ని చేదించామని తెలిపారు ఇక జరగబోయే రోజుల్లో కూడా ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ మా విధులను మేము నిర్వర్తిస్తామని పేర్కొన్నారు.

విద్యుత్ మోటర్ వైర్ల దొంగల.. ముఠా అరెస్టు

– 1.15 లక్షల నగదు, 15 కేజీల రాగి స్వాధీనం

రుద్రవరం, మార్చి 4, ప్రభాతవార్త.:

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఆళ్లగడ్డ ఎస్డీపీవో అదేశాల మేరకు రుద్రవరం పోలీసులు దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వివిధ మండలాల్లో రైతుల బోర్ల వద్ద విద్యుత్ వైర్లను కట్‌చేసి దొంగలిస్తున్న ఏడుగురి సభ్యుల ముఠాలో నలుగురిని అరెస్టు చేసినట్లు సిరివెళ్ళ సిఐ డి రాము వెల్లడించారు. గత కొంతకాలంగా రుద్రవరం, మహానంది, గోస్పాడు సిరివెళ్ళ, ఆళ్లగడ్డ, దొర్నిపాడు, చాగలమర్రి మండలాల్లోని పొలాల్లో పంపుసెట్ల వైర్లు దొంగతనానికి గురవుతున్నాయి, దీని వల్ల రైతులకు ఆర్థికంగానే కాకుండా సాగునీరు అందక పంట నష్టం కూడ వాటిల్లుతుంది. దీనిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు కేసు నమోదుచేసిన పోలీసులు గాలింపు

చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో రుద్రవరం శివారు ప్రాంతంలోని హెచ్‌పి పె ట్రోల్ బంకువద్ద నిందితులున్నారనే సమాచారంతో ఎస్ఐ జయప్ప, ఏఎస్ఐ భూపాల్‌రెడ్డి వారి బృందం దాడులు నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారిలో సిరివెళ్ళకు చెందిన ఇండ్ల నరసింహులు, ఇండ్ల వెంకటేశ్వర్లు, ఇండ్ల రంగయ్య అహోబిలంకు చెందిన యాట చిన్నయ్యలున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుండి దాదాపు 15 కిలోల రాగి వైర్లు, గతంలో దొంగలించిన సొత్తును విక్రయించగా రూ.1.15 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈవైర్లను కొనుగోలు చేస్తున్న శిరివెళ్ల, ఆళ్లగడ్డకు చెందిన గుజరీ షాపుల యజమానులైన షేక్ ఉశేన్‌బాషa, షేక్ మాలిక్, షేక్ ఖాదర్‌బాషాలను కూడ అరెస్టుచేసినట్లు తెలిపారు. రైతులు తమ పొలాల వద్ద అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమర్థవంతంగా పనిచేసిన ఎస్ఐ జయప్ప మరియు ఇతర పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించినట్లు తెలిపారు.

విధుల్లో అలసత్వం తగదు

: నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్

కర్నూలు మున్సిపల్, మార్చి 4, ప్రభాతవార్త.:

ఉద్యోగులు విధుల్లో అలసత్వం ప్రదర్శించడం అస్సలు సహించబోమని విధి నిర్వహణలో క్రమశిక్షణ బాధ్యతను విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన రామలింగేశ్వర్‌నగర్ 115వ సచివాలయాన్ని అకస్మికంగా తనిఖీచేశారు. అనుమతి లేకుండా అడ్మిన్ సెలవుపెట్టడంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. సచివాలయంలో హాజరు రిజిష్టర్, మూమెంట్ రిజిష్టర్, టీకాల నమోదు పత్రాలు పింఛన్ల పంపిణీ రికార్డులను పరిశీలించారు. సచివాలయంలో పీయూపి పనులు పూర్తి చేయించుకోవాలని శాశ్వత భవనంలో బాత్రూంలు సహా అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దం చేసి సమర్పించాలని సూచించారు. ఈసందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన సర్వేలను సకాలంలో పూర్తిచేయాలని, ప్రతి సేవను నిర్దిష్ట గడువులోగ అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి పరిష్కరించాలని కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈకార్యక్రమంలో అమినిటీస్ కార్యదర్శి బి ఉదయ్ కుమార్, డబ్ల్యుపివో కె సుబద్ర, ఎఎన్ఎం షాహా తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రత పై.. అవగాహన

: ఎస్పీ ఆదేశాలతో.. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు .

కర్నూలు మార్చి 05 ప్రభాతవార్త ప్రతినిధి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళల భద్రతపై అవగాహన పెంపొందించేందుకు కర్నూలు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వ్యాసరచన మరియు చిత్రలేఖన (డయాగ్రామ్) పోటీలను నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ ఆదేశాలతో ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలోని పాఠశాలలో "మహిళల భద్రత – సమాజం బాధ్యత", సైబర్ మోసాల నుండి రక్షణ", "స్వీయ రక్షణతో సురక్షిత జీవనం" వంటి అంశాల పై వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు పోలీసు అధికారులు బహుమతులు అందజేస్తారు

శక్తి యాప్ పై అవగాహన కలిగి ఉండాలి

నందికొట్కూరు, మార్చి 4, ప్రభాతవార్త:

ప్రతి ఒక్క విద్యార్తినీ శక్తి యాప్, బ్యాడ్ టచ్, గుడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సోషల్ మీడియా నేరాలు మరియు సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం గురించి వివరించారు. శక్తి యాప్, డైల్ 100, 112 టోల్ ఫ్రీ 1930 అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్తీపాలను రాపిడ్ కిట్స్ ద్వారా ఇంటివద్దనే పరీక్షించుకోవచ్చు

నంద్యాల, మార్చి 4, ప్రభాతవార్త. ప్రతినిధి:

కల్తీపాలు, నీళ్ళపాలను కనుక్కోవడానికి ల్యాబ్‌కు పంపించకుండా రాపిడ్ కిట్స్ ద్వారా ఇంటి దగ్గరే పరీక్షించుకోవచ్చని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఓ వి రాముడు పేర్కొన్నారు. బుధవారం నంద్యాలలోని నూనెపల్లె నర్సు క్వార్టర్స్‌లో సత్య సమీక్ష కేంద్రం నందు శ్రీవాసవి రిటైల్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారులు కల్తీపాలు పాల ఉత్పత్తి విక్రయదారుల చట్టపరమైన హెచ్చరిక ప్రజలకు వ్యాపారస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఖాసిం వలి మాట్లాడుతూ మార్కెట్‌లో కల్తీపాలే కాకుండా టీ తాగేవాళ్ళకు మాములు టీ పొడికి కలరేసి టీ పొడికి తేడాను చూపించడం అంతేకాకుండా ఆహార పదార్థాల్లో కల్తీలు రక రకాల పదార్థాలను డెమో ప్రకారం చూపించడం జరిగింది. కల్తీలు మీ దృష్టికి వచ్చిన యెడల మా టోల్ ఫ్రీ నం.086452410295, జాయింట్ ఫుడ్ కంట్రోలర్ 9440379755 సంప్రదించాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాముడు, రిటైల్ మర్చెంట్ అధ్యక్షుడు గుబ్బ రజనీకాంత్, శ్రీకాకుళ కిరణ్, కాల్వ రాజా తాళ్లూరు రమణయ్య, నారాయణ, రామకృష్ణ, హరికృష్ణ, శ్రీనివాసులు, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోలీసుల సేవలు.. చట్టాల గురించి తెలుసుకోవాలి

– ఆదోని వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్

– విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఆదోనిటౌన్, మార్చి 04, ప్రభాతవార్త;

విద్యార్థులు పోలీసుల సేవలు, చట్టాల గురించి తెలుసుకోవాలని ఆదోని వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదోని పట్టణంలోని వాల్మీకి నగర్‌లోని శ్రీ జీవేశ్వర పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు విమెన్ సేఫ్టీ థీమ్స్ పై ఎస్‌ఎ, వ్యాసరచన పోటీలను బుధవారం చేపట్టారు. ఈ పోటీలను ఆదోని వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీసుశాఖ తీసుకుంటున్న చర్యలు, మహిళా చట్టాల గురించి విద్యార్థులు తప్పకుండా తెలుసుకోవాలన్నారు. పోలీసు శాఖ అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని సీఐ పిలుపునిచ్చారు. సీఐ వెంట స్థానిక ఎస్ఐ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

విద్యార్థినిలు అపరిచితుల పట్ల.. అప్రమత్తంగా ఉండాలి

– లక్ష్యంతో చదువుపై దృష్టిసారించాలి

– బాలికలపై జరుగుతుతున్న అఘాయిత్యాలపై అవగాహన కలిపించిన డీఎస్పీ రామాంజీనాయక్

పాములపాడు, మార్చి 4, ప్రభాతవార్త:

బాలికలు లక్ష్యంతో చదువుపై దృష్టిసారించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఏవరైనా మోసపోయేవిధంగా ఆకరి ్షతుల పట్ల మోసపోయి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆత్మకూరు డీఎస్పీ రామాంజీ నాయక్ తెలిపారు. బుధవారం పాములపాడు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థిని లకు సమాజంలో జరుగుతున్న మోసపూరితమైన సంఘటనలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ఎస్ఐ

తిరుపాల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈకార్యక్రమానిక డీఎస్పీ రామాంజీ నాయక్, సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి హాజరయి బాలకలకు సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలపై మోసాలపై వివరించారు. బాలికలు తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోకుండా తల్లిదండ్రులు చెప్పిన ప్రకారం మంచిగా చదువుకొని మంచి భవిష్యత్తును పొందాలన్నారు. చదువుకునే వయసులో మోపూరితుల పట్ల ఆకర్షితులై మోసపోతే తమ జీవితాలు నాశనం అవుతాయని బయటి వ్యక్తులను ఎట్టిపరిస్థితుల్లో నమ్మరాదన్నారు. ఆటో డ్రైవర్లు ఇంకా ఏవరైనా మహిళల పట్ల మోసం చేసేందుకు ప్రయత్నించినట్లయితే వెంటనే శక్తియాప్ ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చి రక్షణ పొందాలన్నారు. చిన్న వయసులో పెళ్లిలు చేసుకున్నట్లయితే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని బాల్య వివాహాలు చేసుకోరాదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజ్య లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రూ.52.19 లక్షల ఆదాయం

బేతంచెర్ల, మార్చి 4, ప్రభాతవార్త.:

ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి హుండీల ద్వారా రూ.52,19,831లు ఆదాయం చేకూరినట్లు ఉప కమిషనర్ మరియు ఈవో రామాంజనేయులు బుధవారం తెలిపారు. 2025 డిసెంబరు 16 నుండి మార్చి 3 2026 వరకు భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకల హుండీలను భక్తులు దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో

లెక్కించగా నగదుతో పాటు 7 గ్రాముల 210 మిల్లి గ్రాముల బంగారం, 621 గ్రాముల 320 మిల్లిగ్రాముల వెండి వచ్చినట్లు ఆయన తెలిపారు. అలాగే అన్నదాన సత్రం హుండి ద్వారా రూ.49,145ల నగదు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో బేతంచెర్ల పట్టణానికి చెందిన బాలాజీ సేవా సమితి, డోన్‌పట్టణానికి చెందిన శ్రీమద్దిలేటి స్వామి సేవాసమితి, వాసవి సేవా సమితి భక్తులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

ఉపాధి హామీ పథకంలో.. అక్రమాలు

: భోగస్ హాజరుతో నిధులు స్వాహా..!

: రూ.80వేలు రికవరీకి ఆదేశాలు: పిడి

జూపాడుబంగ్లా, మార్చి 4 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జూపాడుబంగ్లా మండలంలో చేపట్టిన పనుల్లో అవతవకలు జరిగినట్లు సామాజిక బహిరంగా చర్చా వేదికలో వెల్లడైంది. 79,131 రూపాయల మేర నిధులు దుర్వినియోగం అయ్యాయని అధికారులు గుర్తించారు. బుధవారం వెలుగు కార్యాలయ ప్రాంగణంలో ఉపాధిహామీ పథకం కింద ఏప్రిల్ 1, 2024 వతేది నుండి మార్చి 31, 2025 వరకు 894 పనులకు రూ,8,40,35,737 వ్యయంతో చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. మండలంలోని 12 గ్రామ పంచాయితీలకు సంబందించిన పనుల వివరాలను ఈ సమావేశంలో వెల్లండించారు. భోగస్ హాజరుతో నిధులు స్వాహా చేశారని, ఫీడర్ చానల్ పనుల్లో కొలతల తేడా రావడం, మాస్టర్ రోల్‌పై సంతకాలు లేదా, వేలు ముద్రలు లేకుండా నిధులు పంపిణీ చేయడం వంటివి వెలుగు చూశాయి. పనులకు సంబందించి మేజర్ మెంట్ చేయని ఈసి నజీర్‌పై పిడి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని 80 బన్నూరు, తాటిపాడు, భాస్కారాపురం, జూపాడు బంగ్లా తదితర గ్రామల్లో నిధుల వినియోగంలో అక్రమాలు చోటుచేసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ సందర్భంగా ధ్వామా పిడి సూర్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో అక్రమాలకు సంబందించి రూ,36,631లు రికవరీకి చేయాలని, రూ.42,500 లు జరిమానా విధించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పిడి హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది నుండి స్థాయి

అధికారులకు వరకు భాద్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు చేపటడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి షీబారాణి, ఎవిఓ పరమేష్, ఎస్ఆర్‌పి లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ గోపికృష్ణ, ఏపిడి దాస్, ఎపిఒలు రేష్మా, గౌరీబాయి, డిఆర్‌పిలు, టిఎలు, ఎఫ్ఎలు,సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం సభను జయప్రదం చేయండి : మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

బేతంచెర్ల, మార్చి 4, ప్రభాతవార్త:

ఈనెల 9న కొత్తబురుజు నందు జరగబోయే సిఎం సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ కూటమి పార్టీల శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయం నందు ఆమె అయాపార్టీల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. డోన్ మండలం కొత్తబురుజు నందు జరిగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ముందుగా మండలంలోని వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బందులకు గురైన కుటుంబాలకు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు ఆమె అందజేశారు. అలాగే పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలోని జడ్పీహెచ్ స్కూల్‌కు రోడ్డు మంజూరు చేయడంతో పాటు ఇతర మౌలిక వసతులను ఏర్పాటుచేస్తామని హామి ఇవ్వడం పట్ల ఉపాధ్యాయ



బృందం ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు మహిళలు వివిధ గ్రామాలకు చెందిన వారు వారి కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆమెను కోరారు. అన్నింటిని పరిష్కరించేందుకు కృషిచేస్తామని ఆమె హామి ఇచ్చారు. అయా కార్యక్రమాల్లో టీడీపీ పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మీ, అంబాపురం సర్పంచ్ శ్రీనివాసయాదవ్, నాయకులు బుగ్గన ప్రభాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, తిరుమలేష్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కలియుగదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పై టీడీపీ నాయకుల రాజకీయం సిగ్గుచేటు..

భగవద్గీతను కించపరిచే విధంగా మాట్లాడిన టిటిడి చైర్మెన్ ను పదవినుంచి తొలగించాలి.. : బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్

నంద్యాల మార్చి 4 ప్రభాతవార్త ప్రతినిధి :

కలియుగదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పై టీడీపీ నాయకులు చేస్తున్న రాజకీయం సిగ్గుచేటని,భగవద్గీత ను కించపరిచే విధంగా మాట్లాడిన టిటిడి చైర్మెన్ ను పదవినుంచి తొలగించాలి అని,రాయలసీమ ప్రాజెక్టులకు బడ్జెట్ లో పైసా నిధులు విడుదల చేయకుండా రైతులను టీడీపీ ప్రభుత్వం మోసం చేసిందని బిసివై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ ఆరోపించారు. రాయలసీమ ప్రాంతంలో పెద్ద పెద్ద సాగునీటి ప్రాజెక్టులు ఉన్నప్పటికీ రైతుల పంటలకు సరైన నీరు అందించడంలో టీడీపీ నాయకులు పూర్తిగా విఫలమయ్యారని తీవ్రంగా ఆరోపించారు. నంద్యాల జిల్లాలో అధికార పార్టీ

నాయకులు ప్రజా సమస్యలను పక్కన పెట్టి ఇసుక, మైనింగ్, లిక్కర్ వ్యాపారాల్లో బిజీగా ఉన్నారని విమర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో కృష్ణా, తుంగభద్ర, కుందూ నదులు ప్రవహిస్తున్నా ఆ నీటిని రైతులకు ఉపయోగపడేలా సంరక్షించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. కేసీ కెనాల్ ఆధునికీకరణ పనులు సక్రమంగా జరగకపోవడంతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీవై రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు నాగేశ్వరరావు యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఎస్. రఘురాముడు యాదవ్, గంగవరం యాదవ సంఘ నాయకులు సాంబశివుడు, మహేష్, ఉమ్మడి జిల్లా నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

మంత్రాలయం, మార్చి 04, ప్రభాతవార్త;

మండలంలోని చిలకలడోన సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన బుధ వారం చోటు చేసుకుంది. మంత్రాల యం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా దేవదుర్గ మండలం ముందరిగి గ్రామానికి చెందిన నిర్మల శివన్నగౌడ్ దంపతుల కుమారుడు మంజునాథ్(26) రోడ్డు ప్రమాదంలో కాళ్లకు తీవ్ర గాయాల య్యాయి. చికిత్స నిమిత్తం రాయచూరు నవోదయ

ఆసుపత్రిలో చేర్పించారు. కాళ్ల తీసి వేస్తారన్న భయంతో తప్పించుకుని వచ్చి మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామానికి సమీపంలోని చెట్టుకు ఉరి వేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రాంగ్ రూట్లో రావడం ప్రాణాలకే రక్షణ ఉండదు

: ప్రజలలో మార్పు రావాలి డి.ఎస్.పి పి శ్రీనివాసులు

డోన్ మార్చి 4 ప్రభాతవార్త :

జాతీయ రహదారులపై వాహనదారులు రాంగ్ రూట్ లో రావడం ప్రాణాలకు రక్షణ ఉండదని డోన్ డిఎస్పి పి శ్రీనివాసులు అన్నారు బుధవారం డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 27వ తేదీన మండల పరిధిలోని జగదుర్తి స్టేజి దగ్గర రాంగ్ రూట్లో వచ్చిన క్రేన్ ను కారు ఢీకొని ముగ్గురు మృతి చెందిన సంఘటన తెలిసిన విషయమే ముగ్గురు మృతికి కారణమైన క్రేన్ డ్రైవర్ నాగరాజును అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు రాంగ్ రూట్ లో రావడం వల్ల ముగ్గురు మృతి చెందడం ఎంతో బాధాకరమైన విషయం అన్నారు వాహన దారులు ఎందుకని రాంగ్ రూట్లో వస్తున్నారు అర్థం కావడం లేదన్నారు కేవలం రాంగ్ రూట్లో రావడం వల్ల వాళ్ల ప్రాణం తో పాటు ఇతర ప్రాణాలను కూడా బలి కొనడానికి అర్థమవుతుందని పేర్కొన్నారు ముఖ్యంగా వాహన యజమానులు ఒక వాహనాన్ని డ్రైవర్ కు అందజేసేటప్పుడు డ్రైవర్ కి లైసెన్స్ ఉందా డ్రైవర్ ప్రవర్తన బట్టి వాహనాలను వారికి అందజేయాలని వాహన యజమానులకు కూడా సూచించారు రాంగ్ రూట్లో వచ్చి ప్రాణాలను బలికొన్న వ్యక్తులకు దాదాపు పది సంవత్సరాలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సి ఐ సీఎం రాకేష్ ఎస్సై మమత ఎ ఎస్సై గోపాల్ హెడ్ కానిస్టేబుల్ నాగేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

కర్నూలు హాస్పిటల్ మార్చి 4 ప్రభాతవార్త :

జిల్లాలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమా తనిఖీ చేశారు. శ్రీరామ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 58వ సచివాలయంలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా గర్భవతులు, బాలింతలకు ముందురోజే గ్రామ ఆరోగ్య కార్యకర్తలు సమాచారం అందించాలని ఆదేశించారు. అక్కడికి వచ్చిన గర్బవతులు, బాలింతలు మరియు వారి కుటుంబ సభ్యులకు పౌష్టికాహారం, తల్లిపాల ప్రాముఖ్యత, ద్రావణ లవణాలు, జింక్ మాత్రలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తల్లిశిశు రక్షణ కార్డులు, రావలసిన వారి జాబితాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న టీకాలు, శీతల శృంఖల విధానాన్ని తనిఖీ చేశారు. కేంద్రానికి వచ్చిన రోగులను పలకరించి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విద్య మరియు విస్తరణ అధికారి బాబా ఫక్రుద్దీన్, పర్యవేక్షకుడు శివకుమార్ పాల్గొన్నారు.

అనాధికార కొళాయిలను సీజ్ చేస్తాం

– రెండు రోజులలో పన్నులు కట్టాలి

గోనెగండ్ల, మార్చి, 4, ప్రభాతవార్త :

అనాధికారికంగా వేసుకున్న కొళాయిలను సీజ్ చేస్తామని డిప్యూటీ ఎంపీడీవో ఆనంతశయన అన్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎస్సీ కాలనీలో డిప్యూటీ ఎంపీడీవో ఆనంత శయన, కార్యదర్శి సతీష్ కుమార్‌లు పర్యటించారు. కాలనీలో ఇంటి పన్నులు, నీటి పన్నులు కట్టాలని లేని పక్షంలో కొళాయిలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో నీటిని పొదుపుగా వాడు కోవాలని నీటిని వృదాగా వదలరాదన్నారు. ఈ నెల 15లోపు ఇంటి పన్నులు, నీటి పన్నులు, దుకానాల పన్నులు కట్టాలని లేక పోతే ప్రభుత్వం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్చి 15 నాటికి గ్రామాల్లో వందశాతం పన్నులు వసూళ్ల చేయాలని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇప్పటి వరకు ఎంత శాతం పన్నులు వసూళ్ల అయినది తనకు వెంటనే తెలపాలని గ్రామ కార్యదర్శులకు సమచారం అందజేశారు. మండలంలోని 28 గ్రామాలలో 17,624 గృహాలు ఉన్నాయని అందులో 10,212 గృహాలకు పన్నులు చెల్లించారని మిగతా 7412 గృహాలకు పన్నులు చెల్లించాల్సి ఉందన్నారు. అలాగే 2,744 కొళాయిలు ఉన్నాయని అందులో 1007 కొళాయిలకు పన్ను చెల్లించారన్నారు. 169దుఖానా లకు గాను 37 దుఖానాలకు పన్నులు చెల్లించినట్లు తెలిపారు. నీటి పన్నును కట్టపోతే కొళాయిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. పన్ను ఆన్‌లైన్‌లో చెల్లింపు చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో స్వయంగా ఆదాయవనరులను పెంచుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడేవిధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే అవగాహన సదస్సులు నిర్వహించి శిక్షణ ఇచ్చామని తెలిపారు.